# జనవరి 10 లోపు ఎంపిడీఓ ప్రాంగణంలోని
# కార్యాలయాల తరలింపు పూర్తి కావాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి / సుల్తానాబాద్ డిసెంబర్ 28(ప్రజా జ్యోతి)**

జనవరి 10లోపు పెద్దపల్లి ఎంపిడీఓ ప్రాంగణంలోని కార్యాలయాల తరలింపు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లాకలెక్టర్ కోయశ్రీహర్షసమీకృత జిల్లా కలెక్టరేట్ లో బస్సు డిపో ఏర్పాటుకు భూమి అప్పగింతపై

మిగతా 2 లో...




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

ఆదివారం | 29 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 7


- శంకరపట్నం డిప్యూటీ తహసీల్దార్ పట్టివేత
- వరుస దాడులతో ఏసీబీ అధికారుల సంచనాలు
- 40 రోజుల్లో ముగ్గురు అధికారుల పట్టివేత
- కీలక శాఖల్లో పెరుగుతున్న దందా
- ఏసీబీకి పట్టుబడుతున్న మారని వైనం



# లంచం లంచం..?



ఏసీబీ వలకు మరో అవినీతి అనకొండ

**కరీంనగర్ క్రైం, డిసెంబర్ 28, ప్రజాజ్యోతి,**

ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకంగా కార్యకలాపాలు నిర్వహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుంటే ప్రభుత్వ శాఖల్లో మాత్రం అవినీతి,లంచగొండి తనం పేట్రేగిపోతోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో కొన్ని కీలక శాఖల్లో రోజు రోజుకి లంచాల దందా పెరుగుతూనే ఉంది,శనివారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం డిప్యూటీ తహసీల్దార్ మల్లేశం లంచం తీసుకుంటూ రెడ్ హైండెడ్ గా పట్టుబడ్డాడు, మండలంలోని ఎరడపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు తన రెండున్నర గుంటల వ్యవసాయ భూమికి నాలా కన్వర్షన్ చేయాలని దరఖాస్తు చేసుకున్నాడు.లంచాలకు మరిగిన అధికారి డిప్యూటీ తహసీల్దార్ మల్లేశం వ్యవసాయేతర భూమిగా

మిగతా 2 లో...



## పేదవిద్యార్థుల అభ్యున్నతికి
# కట్టుబడి ఉంటా...

గ్రంథాలయం లో స్టడీ మెటీరియల్ పంపిణి

కామారెడ్డి లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 28, (ప్రజాజ్యోతి )**

పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తాను కట్టుబడి ఉంటానని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో పలువురు పట్టబద్రులను కలిసిరానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు.అనంతరం జిల్లా గ్రంథాలయంలో నిరుద్యోగ యువతకు (వివిఎన్ఆర్ ) ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఉచిత స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, నిరుద్యోగ, పట్టభద్రుల సమస్యల పై అవగాహన ఉన్న తనను ఆశీర్వదించి అవకాశం ఇస్తే చట్టసభల్లో పట్టభద్రుల గొంతుక వినిపిస్తానని స్పష్టం చేశారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని. విద్య రంగంనుండి తాను

మిగతా 2 లో...

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ

కలెక్టర్ బి సత్యప్రసాద్



**ధర్మపురి , డిసెంబర్ 28, ప్రజా జ్యోతి:**

శనివారం రోజున ధర్మపురి మండలంలోని జైన, మగ్గిడి గ్రామంలో పిఏసిఎస్ సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును కలెక్టర్

మిగతా 2 లో...



గర్భిణీలు, బాలింతల వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి

వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాలు

మాత, శిశు ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

# తల్లీబిడ్డలకు నాణ్యమైన వైద్య సేవలు అందించండి...

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 28, (ప్రజాజ్యోతి )**

సిబ్బంది సమయపాలన పాటిస్తూ తల్లీ బిడ్డలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రికి వచ్చే వారి వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఎంసీహెచ్ (మాతా శిశు ఆరోగ్య కేంద్రం ) ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాలు కలియ తిరుగుతూ వసతులు పరిశీలించారు. ఆరోగ్యశ్రీ, గైనిక్ వార్డు, ఏఎన్ సీ–2, స్కానింగ్ రూమ్, టిఫా స్కానింగ్ రూమ్, ల్యాబ్, లేబర్ రూమ్, ఐసీయూ, ఆపరేషన్ థియేటర్, మెటర్నటీ వార్డులు ఇంక్యుబేటర్ లో ఉండే చిన్నారుల ఎస్ఎన్ సీయూ బ్లాక్ ను సందర్శించారు. ఆయా విభాగాల రిజిస్టర్లు పరిశీలించి అందిస్తున్న వైద్య సేవలు, వార్డుల్లో ఉన్న గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల వివరాలు తెలుసుకున్నారు. ఎంసీపీ కార్డులో అన్ని వివరాలు తప్పనిసరిగా నమోదు

మిగతా 2 లో...

## జనవరి 10 లోపు ఎంపిడీఓ ప్రాంగణంలోని కార్యాలయాల తరలింపు పూర్తి కావాలి

(మొదటి పేజీ తరువాయి...)

సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లిలో బస్సు డిపో మంజూరైన నేపథ్యంలో స్థలం అప్పగించేందుకు వీలుగా పెద్దపల్లి ఎంపీడీవో ప్రాంగణంలో ఉన్న కార్యాలయాల తరలింపు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ కార్యాలయాలు, అబ్కారీ శాఖ కార్యాలయం తరలింపుకు ప్రభుత్వ భవనాలలో అనువైన చోటున ఎంపిక చేసుకోవాలని, అవసరమైతే ప్రైవేటు భవనాలను సైతం ఎంచుకోవాలని, జనవరి 10 లోపు కార్యాలయాల తరలింపు ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈ.ఈ. పి. ఆర్ .గిరీష్ బాబు, డిఇఓ మాధవి సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవిద్యార్థుల అభ్యున్నతికి కట్టుబడి ఉంటా



(మొదటి పేజీ తరువాయి...)

ఎమ్మెల్సీ గా బరిలోకి దిగుతున్నాని విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతానని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా చాలా లైబ్రరీ లలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతి, యువకులకు విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఉచిత స్టడీ మెటీరియల్ ను అందజేస్తున్నామని వెల్లడించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, రెండు నెలల తన పర్యటనలో పలు గ్రంథాలయాలను సందర్శించి తన వంతుగా చాలాచోట్ల మౌళిక సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల బలోపేతానికి కృషి చేస్తున్నారని వెల్లడించారు. దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రం లోకి లైబ్రరీ లకు వచ్చి చదివుకునే నిరుద్యోగుల కోసం చాలా చోట్ల తన సొంత డబ్బులతో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించినట్టు వెల్లడించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతి యువకులు వీఎన్ఆర్ ఈ క్లాసెస్ ద్వారా ఉచితంగా అందజేసే స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగ నిర్మూలనకు కృషిచేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిగెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పోటీ పరీక్షల ఆశావాహులకు విఎన్ఆర్ ఫౌండేషన్ చేయూతను ఇస్తుందని గుర్తు చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రం లోని టీఎన్జీవో ఫంక్షన్ హల్ లో నెల రోజుల పాటు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న బిఈడ్, డీ ఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ తరగతులను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలనికోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించానని పర్యటనలో భాగంగా చాలా మంది నిరుద్యోగులు వారి సమస్యలను తనకు వారి సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారని, వారి అభ్యర్థన మేరకు ఉచితంగా అల్ఫోర్స్ ఈక్లాస్ యాప్ ను అందజేయగా అందులో ఇప్పటికే 50వేల మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. అందులో 56 పోటీ పరీక్షలకు సంబంధించి స్టడీ మెటీరియల్ ఉంచినట్లు ఆయన వివరించారు.

# లంచం.. లంచం...

(మొదటి పేజీ తరువాయి...)

మార్చాలంటే లంచం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశాడు. దీంతో బాధిత రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శనివారం రూ.6 వేలు లంచం తీసుకుంటుండగా కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ రమణ మూర్తి ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు ట్రాప్ చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. జిల్లాలో వరుసగా జరుగుతున్న ఏసీబీ అధికారుల దాడులు సంచనాలు సృష్టిస్తున్నాయి. 40 రోజుల్లో ముగ్గురు అవినీతి అధికారులను పట్టుకున్నారు,

### నవంబర్ 19న అంతర్గాం ఆర్ఐ శ్రీధర్



నవంబర్ 19న పెద్దపల్లి జిల్లా అంతర్గాం తాసిల్దార్ కార్యాలయం పై ఏసీబీ అధికారులు దాడి చేసి అంతర్గాం ఆర్ఐ శ్రీధర్ ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు, అక్టోబర్ 27వ తేదీన లింగాపూర్ నుండి అంతర్గంకు ఆలకుంట మహేష్ అనే వ్యక్తి ఇసుక తరలిస్తుండగా అంతర్గాం ఎస్ఐ పట్టుకొని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. దీనికి రూ.25 వేల జరిమానా విధించడంతో నవంబర్ 14వ తేదీన మహేష్ జరిమానా కట్టారు. అయితే పట్టుకున్న ట్రాక్టర్ ను రిలీజ్ చేయడానికి ఆర్.ఐ శ్రీధర్ రూ.12 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో ఆర్.ఐ వేధింపులు భరించలేక మహేష్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. నవంబర్ 19న రూ.12 వేలు లంచం అందిస్తుండగా ఏసీబీ డీఎస్పీ రమణ మూర్తి ఆధ్వర్యంలో దాడి చేసి పట్టుకున్నారు,



### నవంబర్ 25న ఇరిగేషన్ ఏఈ నర్సింగరావు

నవంబర్ 25న రూ. 20 వేలు లంచం తీసుకుంటూ ఇరిగేషన్ ఏఈ నర్సింగరావు పట్టుబడ్డారు. ఓ కాంట్రాక్టర్ కు బిల్లు విషయంలో ఇరిగేషన్ ఏఈ నర్సింగరావు లంచం డిమాండ్ చేశారు. దీంతో ఆ కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. నవంబర్ 25న కలెక్టరేట్ ఆఫీస్ ముందు రోడ్డుపైనే ఏఈకి కాంట్రాక్టర్ రూ.20వేలు అందజేస్తుండగా ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి పట్టుకున్నారు. ఇలా రెవెన్యూ, ఇరిగేషన్, రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నుల, పంచాయతీరాజ్, పురపాలక, వైద్యారోగ్యశాఖ, పోలీస్, రవాణా, విద్యుత్ ఇలా ప్రతి శాఖలో అవినీతి సర్వసాధారణంగా మారింది, ప్రతి ఫైలుకు ఓ రేటు నిర్ణయించి ముక్కు పిండి వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి, అవినీతి అక్రమాలకు పాల్పడే అధికారులు, ఉద్యోగుల పై అవినీతి నిరోధక శాఖ అధికారులు నిరంతరం దాడులు నిర్వహిస్తున్న ప్రభుత్వ శాఖలో అవినీతి సర్వసాధారణంగా మారిందని చెప్పుకోవచ్చు, మొత్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం ఇస్తేనే గాని పనులు జరగని పరిస్థితులు నెలకొన్నాయి,

### అధికారులు వేధిస్తే సమాచారం ఇవ్వండి

**రమణమూర్తి, ఏసీబీ డీఎస్పీ, కరీంనగర్**

ప్రభుత్వ అధికారులు, సిబ్బందిచే ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటే నేరుగా ఏసీబీ అధికారులను సంప్రదిస్తే వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోని కేసులు నమోదు చేస్తాము, అలాగే బాధితుడి సమస్యలను పరిష్కరించే దిశగా సహకరిస్తాం. జిల్లాలో అవినీతి పరులు, ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన అధికారులు, సిబ్బందిపై తమకు సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం అవినీతిపరులపై తగిన చర్యలు తీసుకుంటాం,

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ



(మొదటి పేజీ తరువాయి...)

ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని చెక్ చేశారు. తేమ వచ్చిన సన్నం రకం ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తూ రైస్ మిల్లులకు వేగవంతంగా తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఓ రఘువరన్, ఎమ్మార్వో, ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని కలిసిన అసెంబ్లీ కన్వీనర్



*జగిత్యాల టౌన్, డిసెంబర్ 28, ప్రజాజ్యోతి:*

కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను శనివారం జగిత్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్, న్యాయవాది చిలుకమ్రి మదన్ మోహన్ కరీంనగర్ లోని బండి సంజయ్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా కన్వీనర్ చింతల గంగాధర్, బిజెపి జగిత్యాల పట్టణ దళిత మోర్చ అధ్యక్షులు నక్క జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లీబిడ్డలకు నాణ్యమైన వైద్య సేవలు అందించండి



(మొదటి పేజీ తరువాయి...)

చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నెలవారీగా జరుగుతున్న స్కానింగ్ వివరాలు, ల్యాబ్ పరీక్షల వివరాలు కలెక్టర్ తెలుసుకున్నారు. మెటర్నిటీ వార్డులో బాలింతలతో మాట్లాడారు. వైద్యం మంచిగా అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలని సూచించారు. చిన్నారులను ఉంచే ఇంక్యుబేటర్ రూమ్ (ఎస్ఎన్ సీ యూ బ్లాక్) వద్దకు వెళ్లి పలు వివరాలు తెలుసుకున్నారు. ప్రసవాల సంఖ్య పెంపునకు చర్యలు తీసుకోవాలన్నారు. హై రిస్క్ గర్భిణీలను కూడా జాయిన్ చేసుకోవాలని సూచించారు. తల్లీ బిడ్డ ఆరోగ్యం ముఖ్యమని వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.

### మరమ్మతులుంటే చేయించండి

మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తానని సిబ్బందికి సూచించారు. ఏసీలు అన్నీ పనిచేసేలా చూడాలన్నారు. అవసరమైన మరమ్మత్తులు చేయించుకొని, వైద్య పరికరాలు సమకూర్చుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానని ఇన్ చార్జి ఆర్ఎంవో నవీనకు చెప్పారు. కార్యక్రమం లో డీసీహెచ్ఎస్ డాక్టర్ చంద్రశేఖర్, పల్మనాలజిస్ట్ నరేందర్, డాక్టర్లు జ్యోతి, సుహాసిని, నర్సింగ్ సూపరింటెండెంట్ సరిత తదితరులు ఉన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు కాంగ్రెస్ నేతలు ఘన నివాళి

### మన్మోహన్ సింగ్ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకం...

### కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా



**కోనరావుపేట డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కరణ వేత్త మన్మోహన్ సింగ్ కు ఘననివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఫిరోజ్ పాషా మాట్లాడుతూ ఆయన మరణం భారతదేశానికి తీరని లోటు అని అన్నారు. మన్మోహన్ సింగ్ తన జీవన గమనంలో చరిత్రలో నిలిచి పోయే ఎన్నో విజయ శిఖరాలను అధిరోహించారని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా భారతదేశ ప్రధానిగా వివిధ హోదాలలో పనిచేస్తూ ప్రపంచంలోనే దేశాన్ని అగ్రగామిగా నిలపడానికి ఎంతోగానో కృషి చేశారని ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఆయన హయంలోనే గ్రామీణ ఉపాధి హామీ పథకం, విద్యా హక్కు చట్టం,ఆధార్ కార్డు వంటి ఎన్నో ప్రతిష్టాత్మకమైన పథకాలకు శ్రీకారం చుట్టిన మహా యోధుడు అని తెలిపారు.ఈకార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, డైరెక్టర్లు అజీమ్ పాషా, బాశెట్టి నాగరాజు, మాంధాల లింబయ్య,మ్యాకల ప్రభాకర్, వాల్య నాయక్, నాయకులు కేతిరెడ్డి లక్ష్మారెడ్డి, బోర్రా రవీందర్, గొట్టె రుక్మిణి, బోయిని దేవరాజు,కారెడ్ల రమేష్ రెడ్డి,పల్లె రవీందర్,మల్యాలమనోజ్,,రవీందర్ రెడ్డి అవధూత శ్రీధర్, మంగిలిపల్లి శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### ఏ బి వి పి నగర కార్యదర్శి వరుణ్




**చొప్పదండి,డిసెంబర్28(ప్రజాజ్యోతి):**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చొప్పదండి నగర శాఖ ఆధ్వర్యంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి భీమనాతిని వరుణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో విద్యవ్యవస్థను నిర్వీర్యం చేస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని అలాగే కొనసాగించి విద్యార్థుల కు తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శించారు. అలాగే ఆర్థిక సామాజిక అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం నేడు పాలకుల స్వార్థపూరిత ఆలోచనల వల్ల ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టల్లు సమస్యల కుంపటిలా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఏబీవీపీ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తుందన్నారు.అలాగే సిద్దిపేట పట్టణంలో ఈనెల 23, 24, 25వ తేదీలలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో విద్యా రంగ సమస్యల పై ఆమోదించిన తీర్మానాలను ప్రభుత్వానికి పంపిస్తామన్నారు.ఇతర రాష్ట్రాల్లో విద్య కు 14 శాతం నిధులు కేటాయిస్తే,తెలంగాణలో విద్యకు 7 శాతం నిధులు కేటాయించడం సరికాదన్నారు. గురుకులాల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్తో చనిపోతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ప్రయివేటు యూనివర్సిటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు.ఈ సమావేశంలో టౌన్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ మునిగంటి వెంకటేష్, హాస్టల్ కన్వీనర్ అభినయ్ ,రాహుల్,ఆదర్శ్ ,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### ట్రాఫిక్ ఎస్ఐ రవికాంత్



**సుల్తానాబాద్ డిసెంబర్ 28(ప్రజా జ్యోతి)**

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్ ఐ రవికాంత్ అన్నారు, శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో ట్రాఫిక్ సిఐ అనిల్ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ చేపట్టారు... ఈ సందర్భంగా పలు వాహనాలను ఆపి, వాహనాల పత్రాలను పరిశీలించారు, రాంగ్ రూట్లో ప్రయాణాలు నేరమని , వాహనదారులు రాంగ్ రూట్లో దొరికితే కేసులు నమోదు చేస్తామన్నారు.. వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు, వాహనాలు నడిపేటప్పుడు మెల్లగా వెళ్లాలని, అతివేగంతో ప్రయాణిస్తే ప్రమాదాల బారినపడి కుటుంబ పరంగా , ఆర్థికపరంగా నష్టపోతారని అన్నారు , వాహనాలు జాగ్రత్తగా నడిపి గమ్యం చేరుకోవాలని వాహనదారులకు సూచించారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# అధైర్య పడొద్దు,త్వరలో ప్రభుత్వం శుభవార్త చెబుతుంది

### మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు మీకు రక్షణ కవచంగా ఉంటా

### సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు సంఘీభావం తెలిపిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి





**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 28, (ప్రజాజ్యోతి)**

సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ ఎస్ ఏ) ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కరీంనగర్ ,అదిలాబాద్,నిజామాబాద్ ,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.శనివారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు గత కొన్ని రోజులు గా తమ డిమాండ్లు పరిష్కరించాలని చేపట్టిన సమ్మెకు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు రేవంత్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఎవరు ఆందోళన పడొద్దని ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టు కుంటుందని , ఉద్యోగులందరికి న్యాయం జరిగే విధంగా వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానని అన్నారు. మీ న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తుందని ఏ ఒక్కరు అధైర్య పడద్దని త్వరలోనే ప్రభుత్వ మీకు శుభవార్త చెబుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# లక్కీడ్రా లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం



**చొప్పదండి డిసెంబర్ 28(ప్రజా జ్యోతి):**

శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన లక్కీడ్రా లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించామని ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్ తెలిపారు. మొదటి బహుమతి ఎలక్ట్రిక్ బైక్ బొమ్మ శ్రీనివాస్ అందుకోగా, రెండవ బహుమతి టీవీ కట్టెకోల పద్మ, 3వ బహుమతి హోమ్ థియేటర్ గడ్డం మహేశ్వర్, 15 కన్సోలేషన్ బహుమతులను గెలుపొందిన వారికి అందించామని తెలిపారు. లక్కీడ్రాలో పాల్గొన్న , ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన అయ్యప్ప భక్తులు, స్వాములకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గొల్లపెల్లి శ్రావణ్ కుమార్, ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్, బొడిగె వెంకన్న, మునిగాల సుధాకర్, ఎలిగేటి రాములు, పోరండ్ల భాస్కర్, మామిడాల నిరంజన్, చల్ల శివారెడ్డి, భైరగోని కిట్టుగౌడ్, స్వాములు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ



**సుల్తానాబాద్ డిసెంబర్ 28(ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని శాస్త్రినగర్ లో అయ్యప్ప స్వామి మండపం వద్ద అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తదుపరి అయ్యప్ప స్వామి మాలధారులకు, భక్తులకు అన్నసంతర్పణ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, అయ్యప్ప గురు స్వాములు, మండప నిర్వాహకులు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే అయ్యప్ప స్వామి నూతన సంవత్సరం క్యాలెండర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల కమిటీ అధ్యక్షుడు చిలుక సతీష్, నారాయణపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల రమేష్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గురుస్వాములు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలన

**సుల్తానాబాద్,డిసెంబర్28( ప్రజా జ్యోతి ):**

ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను జిల్లా పరిషత్ ముఖ్య కార్యాలయ నిర్వహణ అధికారి కె నరేందర్ పరిశీలించారు. శుక్రవారం మండలంలోని నీరుకుల్ల గ్రామంలో జరుగుతున్న సర్వేను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ, సుల్తానాబాద్ గ్రామీణ మండల పరిధిలో మొత్తం 11268 ఇండ్లకు గాను 5400 ఇండ్ల సర్వే పూర్తి చేపట్టడం జరిగిందని. దాదాపు 95 శాతం సర్వే పూర్తి చేపట్టామని. కొన్ని గ్రామాలలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు అందుబాటులో లేనందున సర్వే పూర్తి కావడము లేదని. అందుబాటులో లేని దరఖాస్తుదారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి 31వ తేదీ లోపల సర్వే పూర్తి చేయాలని సీఈఓ ఆదేశించినట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో 17 లక్షల జిల్లా పరిషత్ నిధులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పాఠశాల మరమ్మత్తు పనులను సీ ఈ వో జిల్లా పరిషత్ కె నరేందర్ పరిశీలించారు. పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్య దర్శన్ రావు తో పాటు పలువురు పాల్గొన్నారు.



## కేంద్ర సహాయ మంత్రి బండి సమక్షంలో కమలం పార్టీలో చేరికలు



**కరీంనగర్ రూరల్, డిసెంబర్ 28, ప్రజాజ్యోతి,**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ సమక్షంలో మల్కాపూర్ తాజామాజీ గ్రామ సర్పంచి గొట్టె పోశయ్య,జ్యోతి,గ్రామ ప్రజాప్రతినిధులు శనివారం కమలం పార్టీలో చేరారు. మల్కాపూర్ వార్డ్ మెంబర్స్ జాడి అశోక్, కటకం రాజు, సుధగోని రాజేశం గౌడ్, ఆటో యూనియన్ అధ్యక్షుడు,మాజీ వార్డ్ మెంబర్ గంట మోహన్ లతో పాటు కాంగ్రెస్ బీఆర్ఎస్ కు చెందిన 40 కార్యకర్తలు కాషాయతీర్థం పుచ్చుకున్నారు.వీరందరికీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి,మండల అధ్యక్షులు కడార్ల రతన్,పల్లె శ్రీనివాస్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



**కరీంనగర్ రూరల్, డిసెంబర్ 28, ప్రజాజ్యోతి,**

కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో గామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా గామా ఫౌండేషన్ నిర్వాహకులు జగ్గు పాల్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న పేదలను గ్రూపులుగా విభజించి నెల నెల నిత్యవసర సరుకులను సరుకులను అందజేస్తామని తెలిపారు.ఈ అవకాశాన్ని పేదలు ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మడుపు మోహన్ చారి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కంకణాల అనిల్ కుమార్,గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్,పట్టేం లక్ష్మీనారాయణ,రంగా సుధాకర్, గోపి కృష్ణ,రామారావు,శ్రవణ్,తదితర ఫౌండేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## కొండంత అండగా ఆది శ్రీనివాస్

### వైద్య ఖర్చులకు కొరకు రెండు లక్షల ఇరువై ఐదు వేల ఎల్ఓసి మంజూరు

**కోనరావుపేట డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన మల్యాల శిరీష కు అనారోగ్య సమస్యలతో అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ఆమె కుటుంబ సభ్యులు తెలియజేశారు. తక్షణమే స్పందించిన ఆది శ్రీనివాస్ నిమ్స్ ఆసుపత్రిలోని వైద్యసిబ్బందితో చర్చలు జరిపి శిరిషకు ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందేనని ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2 లక్షల 25 వేలు విలువగల ఎల్ ఓ సి ని వైద్య ఖర్చులకు మంజూరు చేయించారు. కాగా బాధిత కుటుంబ సభ్యులు తమ సమస్యను విన్నవించుకున్న వెంబడే స్పందించి ఎల్ఓసి మంజూరు చేయించిన ఆది శ్రీనివాస్, మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor
Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad
Ph.No. 040-2345046
Fax No. 040-2345994

CHIEF MINISTER'S OFFICE

Lr. No.13486/CMRF-LOC/2024. Dated:28-12-2024

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI, Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:22-12-2024

The Hon'ble Chief Minister desires that the treatment of Smt M. Shirisha, C/O Sri M. Shanti Prasad, H.no.11-23, Nimmapalle, Koneraopet, to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,25,000/-(Rupees Two Lakh Twenty Five Thousand Only) to undergo Cardiology.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI SRINIVAS AADI,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP
Smt M. Shirisha,
C/O Sri M. Shanti Prasad,
H.no.11-23, Nimmapalle, Koneraopet,

# పల్లె పల్లెల్లో సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### త్యాగాల ఘనత, పోరాటాల చరిత్ర ఎర్రజెండాదే

### జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు

**సైదాపూర్: డిసెంబర్28 ప్రజాజ్యోతి**



భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) 100వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం రోజున గుండ్లపల్లి గ్రామంలో సిపిఐ జెండాను లంకదాసరి కళ్యాణ్ అద్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు ఆవిష్కరించి పార్టీ నాయకులతో కలిసి గుండ్లపల్లి గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం సీనియర్ కమ్యూనిస్టు నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, త్యాగాల ఘనత పోరాటాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ జెండా పట్టుకొని నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు.

ఈ భారత దేశంలో మెట్టమెదటి సారిగా పుట్టిన ఎకైక పార్టీ భారత కమ్యూనిస్టుపార్టీదున్నేవాడికేభూమి కావాలని ప్రతి మనిషి ఈ దేశంలో నివసించేందుకు కుడూ గుడు గుడ్డకావాలని ప్రజాపోరాటాలు చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అయన అన్నారు ఎన్నో సమరశీలపోరాటాలకు నాందిపలి బానిసత్వం పెట్టుబడి దారి దోపిడీ వ్యవస్థ నుండి విముక్తి కలిగించిన పార్టీ అని అయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ లంకదాసరి కళ్యాణ్,రైతుసంఘం జిల్లా కార్యదర్శి కంది రవిందర్ రెడ్డి , జిల్లాకౌన్సిల్ సభ్యులు దొనికన అనిల్ , మండల నాయకులు ఒజ్జ కొంరయ్య , జడల రాజేషం, ఒడ్నాల వెంకటేష్, పుట్ట సంపత్,బాషవేణి శ్రీనివాస్,నలువాల రవి, కొమ్ముల సమ్మయ్య ,బాషవేణి ఒదెలు,కదిరి తిరుపతి, ముష్కె రవి,రాజు,సురేష్,సురేష్,ఒదెలు,తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో ఐఐఐటి ఏర్పాటు ఇంకెప్పుడు?

### తెలంగాణ విభజన హామీల అమలు చేయడంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం

### ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 28, (ప్రజాజ్యోతి)**



తెలంగాణ విభజన హామీలు అమలు చేయడంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, కరీంనగర్ లో ట్రిబుల్ ఐటీ ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, విభజన హామీలు అమలు జరిగేలా కేంద్ర మంత్రులు,బీజేపీ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి డిమాండ్ చేశారు. విభజన హామీ ప్రకారం పదేళ్లు దాటినా కరీంనగర్ లో ఐఐఐటి ఏర్పాటుకాలేదని, కరీంనగర్ జిల్లాకు రావాల్సిన ట్రిపుల్ ఐటీ గతంలో కర్ణాటక, రాయచూరుకు మంజూరు చేశారన్నారు. ఇప్పటికీ ఐఐఐటి మంజూరు చేయాలని, గతంలో కరీంనగర్ జిల్లాకు సైన్స్ సెంటర్, స్థలం కూడా మంజూరైనా నిర్మాణ పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదన్నారు. శాతవాహనయూనివర్సిటీకి న్యాక్ గుర్తింపురాలేదన్నారు. శాతవాహన యూనివర్సిటీకి రూ.200కోట్ల నిధులు తీసుకురావాలని, కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని విద్యార్థి, నిరుద్యోగ యువతకు విద్య, ఉపాధి అవకాశాలు స్థానికంగా దక్కేలా కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు, చిన్న, పెద్ద తరహా కంపెనీలు, పరిశ్రమలు కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఏర్పాటు అయ్యేలా కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలన్నారు. తెలంగాణ విభజన హామీల ప్రకారం తెలంగాణలో ప్రతి జిల్లాకో నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయం, ఐఐఐటి, ఐఐఎం లాంటి అనేక ఉన్నత విద్యాసంస్థల కేటాయింపులు చేయాలని విభజన హామీ చట్టం చెప్పినప్పటికీ అమలు కాలేదన్నారు. విభజన హామీల అమలు జరిగేలా కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి చేయాలని మణికంఠరెడ్డి డిమాండ్ చేశారు.

# ప్రపంచ ఖ్యాతి కల్గిన గొప్ప నేతను కోల్పోయాం

### ★ గొప్ప ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్...

### ★ మన్మోహన్ సింగ్ మృతిపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటి ఎల్లయ్య

**చిగురుమామిడి డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి)**



ప్రపంచ ఖ్యాతి కల్గిన గొప్ప నేత,అర్థిక నిపుణుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అని,అలాంటి గొప్ప నాయకుడిని దేశం కోల్పోయిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,రామంచ గ్రామానికి చెందిన గుంటి ఎల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని అన్నారు.దేశం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సమయంలో తన తెలివితో దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి, గొప్ప ఆర్థిక నిపుణుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు.ఆయన రూపకల్పన చేసిన ఉపాధి హామి పథకం, రుణమాఫీ,చౌక్ దుకాణంలాంటి మహోత్తరమైన పథకాలకు శ్రీకారం చుట్టిన నాయకుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు.కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని,నిజాయితీ,మంచితనం,సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలన్నారు. ఆయన నేటితరం యువకులకు, రాజకీయ నాయకులకు ఆదర్శమని తెలిపారు. ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరమని ఎల్లయ్య అన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాని,కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయండి

### మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్

**జమ్మికుంట, డిసెంబర్28, ప్రజాజ్యోతి:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 26, 28, 29 వార్డులలో స్వయంగా కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ పర్యటించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసరం వార్డు లలో ర్యాండం సర్వే చేసినారు. వార్డు అధికారులు సర్వే చేస్తున్న తీరును ఆయన పరిశీలించారు. వార్డు ఆఫీసర్లు విధిగా ప్రతి ఇంటికి వెళ్లి సర్వే పనులు ఒన్ లైన్ లో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి తో పాటు పలువురు వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు



# ప్రజలు టిబి వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

## అవగహన కల్పించిన డాక్టర్ సంధ్యారాణి



**జమ్మికుంట, డిసెంబర్28,ప్రజాజ్యోతి :**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట,మోత్కులగూడెం కాలనీలో 100 రోజుల టి బి నిక్షయ్ శివిర్ కాంపెయిన్ లో భాగంగా టిబి వ్యాధి పై ఆరోగ్య అవగాహన సదస్సును డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి టి బి వ్యాధి లక్షణాలు, వ్యాధి వ్యాపించు విధానం మరియు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి క్లుప్తంగా వివరించి,అవగాహన కల్పించినారు.. ప్రజలకు టి బి వ్యాధి పట్ల అవగహన అవసరమని, టి బి వ్యాధి ప్రాణాంతకం కాదని, అలా గని అశ్రద్ధ చేయరాదని ప్రజలకు సూచించారు. రెండు వారాలకు మించి ఎడతెరపిలేని దగ్గు, దగ్గులో తెమడ పడటం,బరువు తగ్గటం,ఆకలి మందగించడం, రాత్రి పూట చెమటలతో జ్వరం రావటం, అలసట, ఆయాసం వంటి లక్షణాలు ఉంటే అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యుల సలహా తీసుకొని, గవర్నమెంట్ హాస్పిటల్ లో తెమడ పరీక్ష మరియు ఎక్స్ రే పరీక్షలు చేయించు కోవాలని సూచించారు.. టి బి వ్యాధి అంటువ్యాధి అని, ఇది ఒకరినుండి మరొకరికి గాలి ద్వారా, తుంపర్ల ద్వారా వ్యాపిస్తుంది అని అన్నారు. టి బి వ్యాధికి పేద ధనిక, చిన్న పెద్ద తారతమ్యం తేడా లేకుండా అందరికి వ్యాపిస్తుంది అన్నారు.. షుగర్ వ్యాధిగ్రస్తులు, మిల్లులలో పని చేసే కార్మికులు, పొగాకు చుట్ట బీడీ తాగే వారు మరియు 60 సంవత్సరాల పై బడినవారు అందరూ మరియు ఇటుక బట్టి లలో పనిచేసే కార్మికులు, కరోనా వచ్చిన వారందరూ తప్పకుండా టిబి పరీక్షలు చేహించుకోవాలని ప్రజలకు సూచించారు. టిబి వ్యాధి ఎక్కువగా పోషకహారం లోపం ఉన్న వారికి వస్తుందని, దీనిని అశ్రద్ధ చేయవద్దని ప్రజలకు అవగాహన కల్పించినారు. టి బి వ్యాధి నిర్ధారణ ఐతే, వారికి ఉచితం గా ప్రభుత్వం వారు మూడు నుండి ఆరు నెలల వరకు మందులు పంపిణీ చేస్తుందని, మంచి పోషకహారం తీసుకోవడం కోరకు వ్యాధిగ్రాస్తునికి ప్రభుత్వం వారు నెలకి 1000/-రూపాయలు చొప్పున వారి బ్యాంకు ఖాతాలో మందులు వాడినన్ని నెలలకు జామచేస్తారని చెప్పినారు. ఈ కార్యక్రమములో డాక్టర్ సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ అరుణ, టిబి సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి ల్యాబ్ సూపర్వైజర్ చదువు కిరణ్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ తిరుపతి, ఏఎన్ఎం సరళ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఆశాకార్యకర్తలు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు పత్రాలతో భూమి కాజేసిన ఘనులు

### సీపీని ఆశ్రయించిన బాధితుడు,నలుగురు పై కేసు నమోదు

### ప్రధాన నిందితుడిని అరెస్ట్

**కరీంనగర్ క్రైం,డిసెంబర్ 28,ప్రజాజ్యోతి**

తప్పుడు పత్రాలు సృష్టించి వేరొకరి భూమిని తమ భూమిగా చూపించి రిజిస్ట్రేషన్ చేయించుకుని ఎకరం భూమి కాజేశారు.ఈ వ్యవహారంపై సీపీని ఆశ్రయించిన బాధితుడు పోలీసులు ఫిర్యాదు అందడంతో నలుగురు పై కేసు నమోదు కాగా శనివారం ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు కొత్తపల్లిఎస్సై సాంబమూర్తి తెలిపారు, ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్, నాంపల్లి, అఘాపురా,కి చెందిన షేక్ హాసన్,తండ్రి:షేక్ అహ్మద్, 1992లో కరీంనగర్ జిల్లా రేకుర్తి రెవెన్యూ శివారు సర్వే నెం.74లో పూర్తి విస్తీర్ణం 1.01 ఎకరాలు అబ్దుల్లా బిన్ ముసల్లం, తండ్రి: ముసల్లం గారి వారసుల వద్ద నుండి భూమిని షేక్ హసన్ తల్లి షేక్ అలిమా పేరిట సెల్ డీడ్ నెం.727/1992 ద్వారా కొనుగులు చేసారు.అప్పటినుండి భూమి వారి స్వాధీనంలో వున్నదని,అందులో ఎటువంటి నిర్మాణాలు చేపట్టలేదని ,ఇటీవల బాధితుడి తల్లి షేక్ అలీమ అనారోగ్య కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నందున అట్టి భూమిని మ్యుటేషన్ చేయించుకుని పట్టా పాస్ బుక్కులు తీసుకొని మా పేరిట మార్పిడి చేసుకుందామని వెళ్ళాడు, ఆన్లైన్ సెంటర్ కి వెళ్లి ఈసీ తీయగా తమ సర్వే నెం.74లో కరీంనగర్ కమాన్ రోడ్ కి చెందిన షేక్. అబ్దుల్ అజీజ్ తండ్రి, షేక్ అబ్దుల్లా తన కుమారుడైన షేక్ అబ్దుల్లా రోషన్ పేరుపై ఎనిమిది డాక్యుమెంట్ల ద్వారా 2024సం.లో గంగాధర సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఒకే రోజు జనవరి 29,2024 రోజున రిజిస్టేషన్లు చేసినట్లు ఈసీ లో వచ్చింది.ఆ తర్వాత తెలుసుకొనగా షేక్ అబ్దుల్ అజీజ్ మా మొత్తం 1.01ఎకరాల భూమిని దురుద్దేశ్యంతో తప్పుడు పద్ధతిలో ఎనిమిది భాగాలుగా విభజించి మున్సిపల్ కార్యాలయం నుండి సెల్ఫ్ అస్సిస్మెంట్ లో ఎనిమిది దొంగ ఇంటి నెంబర్లు తీసుకొని, సదరు ఇంటి నెంబర్లకు పన్ను చెల్లించాడు, అట్టి రసీదు ఆధారంతో మొఖా పై ఎలాంటి కట్టడాలు లేకున్నా, ఒక్కొక్క డాక్యుమెంట్ లో 100 గజాల స్థలంలో రేకుల షెడ్లు ఉన్నట్లు తప్పుడు ఫోటోలు చూయించి మా భూమిని కాజేయలనే దురుద్ధేశ్యంతో 1)సి హెచ్, రాంరెడ్డి తండ్రి రాజిరెడ్డి 2)ఎస్ గణపతి తండ్రి నారాయణ, తో కుమ్మక్కై వారిని డాక్యుమెంట్ల లో సాక్షులుగా పెట్టి తన కొడుకు పేరిట ఏడు గిఫ్ట్ డీడ్,ఒకటి సేల్ డీడ్ దస్తవేజులు చేయించాడని బాధితుడు కొత్తపల్లి పోలీస్ స్టేషన్ నందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు బాధితుడు తెలిపిన విషయం నిజమేనని తేలింది, నలుగురు నిందితులపై యు/ఎస్ 467, 468, 471, 420, 120–బి ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ సెక్షన్ల ప్రకారం కేసు నమోదుకాగా, అందులో ప్రధాన నిందితుడైన కరీంనగర్ కమాన్ రోడ్ కి చెందిన షేక్.అబ్దుల్ అజీజ్(69)తండ్రి, షేక్ అబ్దుల్లాను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచి, మేజిస్ట్రేట్ రిమాండ్ చేయగా కరీంనగర్ జైలుకు తరలించారు.

# ఆది" అనుచరుడి ఆగడాలు

### తీరు మారని చోట"నాయకుడు ,పోలీసు ల పేరుపై పైసల్ వసూల్

### తిరగబడ్డ ప్రేమికులు

**సిరిసిల్ల: డిసెంబర్ 28(ప్రజా జ్యోతి )**

రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి మండలం లోని ఓ చోటా నాయకుడి వ్యవహార శైలి నివ్వరపరుస్తుంది మండలం లోని వేరువేరు గ్రామాలకు చెందిన ప్రేమికులు వివాహం చేసుకొని పోలీసుల సహాయం కోసం స్టేషన్ కి వచ్చి అధికారులను కలిశారు.చోటా నాయకుడు గ్రామానికి చెందిన అబ్బాయి,తరుపున అంటూ పోలిస్ లతో మాట్లాడుత, వాళ్ళ ఖర్చులకు డబ్బులు అడుగుతున్నారని వారికి ఇవ్వాలని ప్రేమికుల వద్ద డిమాండ్ చేయడం జరిగింది ఇంత లోనే అబ్బాయి ఫ్రెండ్స్ సిరిసిల్లకు చెందిన యువకులు ప్రేమించి పెళ్లి చేసుకున్న వారి వద్ద పోలీసు డబ్బులు అడగడం ఏమిటని సదరు చోటా నాయకుడిని నిలదిస్తే,ఘర్షణ వాతావరణం నెలకొంది,చోటా నాయకుడిని స్టేషన్ ఆవరణలో నిలధీయగా చుట్టుపక్కల వారు జమకావడం తో అక్కడి నుండి పరారైనట్లు, పోలీసు స్టేషన్ కి వచ్చిన కొంత మంది పిర్యాదు దారుల సమక్షంలో ఈ తతంగం జరింగి0దని గుస గుసలాడుతున్నారు. ఇలాగే వాళ్ళ గ్రామానికి చెందిన ఒక మైనర్ బాలుడు బైక్ తో వృద్ధురాలికి యాక్సిడెంట్ చేస్తే,ఆ బాలుడు తరుపున సిరిసిల్ల పట్టణానికి చెందిన ఓ కౌన్సిలర్ పెద్దమనిషిగా ఈ చోటా నాయకుడి సహకారం తో కథ నడిపిచ్చినట్టు వృద్ధురాలి బందువులు బాధపడుతున్నారు అధికారం వచ్చినంకా పెద్ద నాయకుల అండదండలు ఉన్నాయి అంటూ ఆగడాలు ఎక్కువైనాయి అని మాట్లాడుతున్నారు గతం లో కూడా ఈ నాయకుడు కళ్యాణ లక్ష్మీ,సిఎం రిలీఫ్ పండ్ విషయం లో కొంత మంది లబ్ధిదారుల వద్ద అందినకాడికి దోచుకున్నాడు అని మాట్లాడుకుంటున్నారు పై విషయాలపై బాదితులు పిర్యాదు చేద్దాం అంటే ఆ చోటా నాయకుడికి ప్రభుత్వ పెద్దల అండదండలు, అధికారుల సహకారం ఉందంటూ భయపడటం కొసమెరుపు.

# తిరుమలలో ఎమ్మెల్యే సిఫార్సు లేఖల అనుమతి పై హర్షం

### కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ వై నాయకులు ఒజ్జల శ్రీనివాస్

**మెట్ పల్లి, డిసెంబర్ 28,ప్రజా జ్యోతి :**

తెలంగాణ ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను టీడీపీ బోర్డు త్వరలోనే అనుమతి స్తామని టిటిడి బోర్డు తెలుపడం హర్షనీయమని బిఆర్ఎస్ వై నాయకులు ఒజ్జల శ్రీనివాస్ తెలిపారు. గత కొంతకాలంగా తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేలు, ఎంపీలు మంత్రులు సిఫార్సు లేటర్ల ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానం దర్శనానికి అనుమతి కల్పించడం లేనందున తెలంగాణ నుంచి నిత్యం లక్షలమంది భక్తులు దర్శనం చేసుకుంటారని దీంతో రాష్ట్రం నుంచి టీటీడీ కి అధిక ఆదాయం సమకూర్తుంది అని తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేలు,ఎంపీలు సిఫార్సులు లెటర్స్ అనుమతించాలని టిటిడి చైర్మన్ కి పలుమార్లు తెలంగాణ ప్రజా ప్రతినిధులు విన్నవించగా శుక్రవారం టిటిడి బోర్డు వారానికి రెండుసార్లు అనుమతిస్తున్నట్లు ప్రకటన విడుదల చేయడం హర్షనీయం అని అన్నారు.



# వివాహ వేడుకకు హాజరైన ప్రభుత్వ విప్... ఆది శ్రీనివాస్



**కోనరావు పేట డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావు పేట మండలం బావుసాయి పేట గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకుడు సయ్యద్ కరీం కూతురు వివాహం శనివారం జరగగా అట్టి వివాహానికి వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ కోనరావు పేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అజీమ్ పాషా, బాషెట్టి నాగరాజు, నాయకులు గోట్టే రుక్మిణి, కేతిరెడ్డి లక్ష్మారెడ్డి, బోర్ర రవీందర్,బోయిని దేవరాజు,నందు గౌడ్,రాస రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట లో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

### జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్




**జమ్మికుంట, డిసెంబర్28,ప్రజాజ్యోతి :**

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.. ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యక్షులు శౌర్యతేజ స్వాతంత్రం ప్రజాస్వామ్య సోషలిజం జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణ కు ముఖ్య అతిథులుగా గజ్జెల శ్రీకాంత్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 1970లో ఏర్పడి అనేక విద్య రంగ సమస్యల పైన అలుపెరుగని పోరాటాలు చేసి అనేక విజయాలు సాధించిన ఘనత ఎస్ఎఫ్ఐ ది అని గుర్తు చేశారు..ఈ 55వ ఆవిర్భ దినోత్సవ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనము అములు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని అన్నారు. వీటితో పాటు ఎస్ఎఫ్ఐ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ నిరంతరం విద్యారంగ సమస్యల పైన పోరాటంకు సన్నద్ధమవుతామని సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి చరణ్, చరణ్ తరుణ్, వంశి, మహేష్, వినయ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈత వనం తొలగించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ఎక్సైజ్ సీఐ కి ఫిర్యాదు చేసిన మడిపల్లి గౌడ కులస్తులు



**జమ్మికుంట,డిసెంబర్ 28,ప్రజాజ్యోతి :**

జమ్మికుంట మండలం లోని మడిపల్లి గ్రామంలోని గౌడ కులస్తుల కుటుంబ పోషణకు ముఖ్య ఆధారమైన ఈత వనం ను గూడెం గ్రామానికి చెందిన ఆకుల కొమురయ్య అనే వ్యక్తి జెసిబి ద్వారా 150 నుండి 200 వరకు ఈత వనాన్ని పూర్తిగా తొలగించిన వ్యక్తిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని గౌడ కులస్తులు ఎక్సైజ్ సీఐ కి ఫిర్యాదు చేశారు..గీత వృత్తిని నమ్ముకున్న తమకు ఎంతో కాలంగా పెంచుకున్న ఈత వనాన్ని తొలగించిన వారిపై చర్యలు తీసుకొని గౌడ కులస్తులకు తగిన నష్టపరిహారం చెల్లించే విధంగా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు ఒల్లల రాజు గౌడ్, సంఘ సభ్యులు కిరణ్, శ్రీనివాస్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని కి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**మెట్ పల్లి, డిసెంబర్ 28, ప్రజా జ్యోతి:**

మండలం లోని బండలింగపూర్ గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో బస్టాండ్ (ఘడి) దగ్గర మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించినారు, ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగిటి రాజేందర్ మాట్లాడుతు ఆర్థిక శాఖ మంత్రి, ఆర్థిక సంస్కార నాలు ప్రారంభించిన గొప్ప దూర దృష్టిగల నేత అని కొనియాడారు. మాజీ ఎంపీపీ జంగ స్వామి మాట్లాడుతు మృధుస్వభావి, ప్రధాని గా ఉంటూ ఆహార భద్రత చట్టం, ఆధార్ కార్డు, అమెరికా తో పౌర ఒప్పందం లాంటి చట్టాలు చేసి చరిత్ర లో నిలిచిన గొప్ప నేత అన్నారు. నాయకులు రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. గండి హనుమాన్ దేవాలయం చెర్మన్ రామాంజంరెడ్డి, సీనియర్ నాయకులు చిన్నరెడ్డి, నారాయణ గౌడ్, సత్తయ్య, శేఖర్, రాజు కిరణ్, ప్రతాప్ రెడ్డి, గంగారెడ్డి, శ్రీను, పాల్గొన్నారు.

## దేశాన్ని బలమైన ఆర్థిక శక్తి గా మార్చిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

**– మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఘన నివాళి అర్పించిన జువ్వాడి కృష్ణారావు**



**మల్లాపూర్ డిసెంబర్ 28, ప్రజాజ్యోతి:**

భారతదేశ మాజీ ప్రధానమంత్రి ప్రముఖ ఆర్థికవేత్త దేశాన్ని క్లిష్ట సమయంలో ఆర్థిక మంత్రిగా పగ్గాలు చేపట్టి ఆర్థిక సమస్యల నుంచి గట్టేకించిన మహానుభావుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ సంతాప సభలో మాట్లాడుతూ దేశాన్ని ఆర్థిక సరళీకృత విధానాల ద్వారా సుసంపన్నం చేసిన మహనీయుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. మన్మోహన్ సింగ్ దేశానికి రత్నం లాంటివాడని అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమైన విషయమని అన్నారు. అనంతరం మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలని వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పలత–నర్సయ్య, వైస్ ఇట్టెడి చైర్మన్ నారాయణ రెడ్డి, జిల్లా కిషన్ సెల్ అధ్యక్షుడు జలపతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండలధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ నుతిపెల్లి రాజాం, మాజీ సర్పంచ్ గజ్జి గంగారెడ్డి, బండారి రమేష్, మాట్ల సోమయ్య, సిరిపురం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో వృద్ధురాలిని గెంటివేసిన ఆసుపత్రి సిబ్బంది

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 28, ప్రజా జ్యోతి:**

జగిత్యాలలో వృద్ధురాలిని గెంటేసిన ప్రభుత్వాసుపత్రి సిబ్బందిభార్య కోసం వైద్యం వద్దని ఆసుపత్రి నుండి వచ్చేసిన వృద్ధుడుజగిత్యాల జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సిబ్బంది నిర్వాకంఅనారోగ్యానికి గురైన భర్తకు తోడుగా ఆసుపత్రికి వచ్చిన మల్లవ్వహైబీపీతో భర్త బెడ్ పై పడిపోవటంతో మల్లవ్వను బయటకు పంపిన సిబ్బందిభర్త బెడ్ పైపడుకొని ఉండటంతో బయట వదిలేసిన సిబ్బంది రోడ్డుపక్కన్నపడుకున్నమల్లవ్వతో పాటే తోడుగా భర్తగమనించి పోలీసులకు సమాచారం ఇచ్చిన స్థానికులుతిరిగి ఆసుపత్రిలో అడ్మిట్ అయిన భార్య భర్తలు.

# లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో... ఘనంగా శని త్రయోదశి పూజలు







**జగిత్యాల టౌన్, డిసెంబర్ 28, ప్రజా జ్యోతి**

జగిత్యాల పట్టణంలోని శ్రీ శివపంచాయత్ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం శని త్రయోదశి పూజలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు లక్ష్మి నరసింహ స్వామి ఉపసకులు అరుట్ల పూర్ణచంద్ర చార్యులు శని త్రయోదశిను వివరిస్తూ త్రయోదశి శనివారం నాడు వస్తే ఆ రోజును శని త్రయోదశిగా వ్యవహరిస్తారు. శని జన్మించిన తిథి కూడా త్రయోదశి అందుకనే శని త్రయోదశికి అంతటి విశిష్టత ఏర్పడింది అని ఈ రోజున శనికి ప్రత్యేకమైన పూజలు చేస్తే శని దోషాలైన ఏలినాటి శని, అష్టమశని.. తదితర దోషాల నుంచి విముక్తి లభిస్తుందని పెద్దలు తెలియజేసారు అలాగేశని త్రయోదశినాడు ఏమి చేస్తే శనిదేవుడు సంతృప్తి చెందుతాడు అంటేశనిదేవుడు అంటే చాలా మంది బయపడతారు. వాస్తవానికి శని దేవుడు చాలా మంచివాడు. అమ్మ నాన్నల ప్రేమను శనిదేవుడు చూపిస్తాడు. శనిభగవానుడుఅంటే నీతి, న్యాయం, ధర్మబద్ధతకు కట్టుబడి ఉంటాడు. గోచారరిత్య శనిదేవుని అశుభ దృష్టి ఉన్నవారు భక్తితో కొలిచి ధర్మబద్ధంగా జీవించే వారిని ఎలాంటి కీడు చేయకుండా కాపాడుతాడు. శని త్రయోదశి అంటే శనివారం రోజు త్రయోదశి తిథి ఉన్న రోజును శని త్రయోదశి అంటారు. ఆ రోజు స్వామి వారిని నువ్వుల తో, నూనేతో నల్లని వస్త్రంతో అభిషేకం చేస్తే ఎంతో మంచిదని చెప్పుకొచ్చారు

**ఈ రోజున ఎలాంటి అభిషేకాలు చేయాలి అంటే**

శనీశ్వరుడికి నువ్వుల నూనెతో అభిషేకం చేయాలి. కుటుంబ, ఉద్యోగ, వ్యాపార, ఆరోగ్య, కోర్టు కేసులు, శత్రువులు, రుణాలు నుంచి విముక్తుల్ని చేయాల్సిందిగా మొక్కుకుని నియమాలు పాటించాలి. శనీశ్వరుడి ఆలయం నుంచి బయటికు వెళ్ళేప్పుడు అక్కడ ఉన్న బిక్షగాల్లకు, పేదవారికి శక్తి కొల ది ఆహార రూపంలో కాని ,వస్త్ర, ధన, వస్తు రూపంలో కాని దానధర్మాలు విరివిగా విశాల హృదయంతో చేస్తే మంచి ఫలితాలు దక్కుతాయి అని వివరించారు. పూజకు వాడే నల్లటి వస్త్రం సుమారు రెండు మీటర్ల పోడవు అంటే ఒకలుంగి లాంటిది ఉండాలి. పూజ తర్వత ఆ వస్త్రాన్ని దానం చెస్తే దానం తీసుకున్న వారు ఉపయోగించుకునే లా ఉండాలి అని అర్థం. దానలు అనేవి ఉన్నవారికి చేస్తే ఫలితం రాదు. కేవలం నిరుపేదలకు, పశు పక్షాదులకు చేస్తేనే పుణ్య ఫలం దక్కుతుంది అని వివరించారుని జానికి శని భగవానుడిని మనసారా పూజించి ఆరాధించే భక్తులను కష్టాల నుంచి గట్టెక్కించే కరుణామూర్తి శనీశ్వరుడు. ఏ త్రయోదశి అయితే శనివారంతో కూడి ఉంటుం దో ఆ రోజు శని గ్రహాన్ని శనీశ్వరుడుగా సంబోధించి పరమశివుడు వరం ఇచ్చాడు అని వివరించారుఈ శని త్ర యోదశి అంటే శనికి చాలా ఇష్టం. దోషాలను పోగొట్టి మానవులు కోరుకు న్న కోరికలను తీర్చి శుభ ఫలితాలను అందించేవాడు శనీశ్వరుడు. ఈ విధం గా వ్యవహరించ గలిగితే తప్పక శని భగవానుడు పూర్తి స్థాయి మేలు చేసి మంచి ఉన్నత స్థానంలో నిలబెడతా డు. ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యు లు భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

## 90 రోజుల యాక్షన్ ప్లాన్ ను సక్రమంగా అమలు చేయాలి

**– జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. నారాయణ**

**జగిత్యాల టౌన్ డిసెంబర్ 28, ప్రజాజ్యోతి:**

జగిత్యాల జిల్లా కలెక్టర్ భవన సముదాయంలో ఇటీవల ఇంటర్మీడియట్ విద్యాధికారిగా బి. నారాయణ నియమితులైన సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్–711 జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆయన ఛాంబరులో ఆయనను కలిసి శాలువాతో సన్మానం చేసి పుష్ప గుచ్ఛన్ని అందించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి.నారాయణ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి ఒక జూనియర్ లెక్చరర్ 90 రోజుల యాక్షన్ ప్లాన్ ను సక్రమంగా అమలు చేసి ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు



ప్రధాన కార్యదర్శు లు వి. నర్సయ్య, డాక్టర్ పి.తిరుపతి, రాజేష్, విజేందర్, ప్రమోద్ కుమార్, నర్సయ్య, రాజేందర్, రవీందర్, దేవేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కారు ద్విచక్ర వాహనం ఢీ

**– ఒకరికి తీవ్ర గాయాలు**



**మల్లాపూర్ డిసెంబర్ 28 ప్రజాజ్యోతి:**

కారు ద్విచక్ర వాహనం ఢీకొనగా ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని గుండంపల్లి గ్రామానికి చెందిన గొర్రె



రాజాం మండలంలోని ఆసుపత్రికి వచ్చి మందులు తీసుకొని గుండంపల్లి వెళుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న కథలాపూర్ మండలానికి చెందిన కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి వెళ్లిన మల్లాపూర్ పోలీసులు క్షతగాత్రుడిని మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా క్షతగాత్రుడి పరిస్థితి విషమించడంతో మెరుగైన



చికిత్స నిమిత్తం బంధువులు కరీంనగర్ తీసుకువెళ్లారు. కాగా కారు అతివేగంగా అజాగ్రత్తగా నడపడం తోనే గొర్రె రాజాం కి తీవ్ర గాయాలు అయ్యాయి అని క్షతగాత్రుడి అన్న గొర్రె తుక్కారం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మల్లాపూర్ ఎస్సై రాజు తెలిపారు.

# టీఎస్ యుూటీఎఫ్ రాష్ట్ర మహా సభలకు తరలిన జిల్లా ప్రతినిధులు

**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 28 ప్రజా జ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 6వ విద్యా, వైజ్ఞానిక మహా సభలకు జగిత్యాల జిల్లా నుండి పదునాలుగు మంది హాజరయ్యారు. ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా శాసన మండలి చైర్మన్ ఆధ్వర్యంలో గుత్త సుకేందర్ రెడ్డి హాజరైయి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను ఆదర్శ వంతంగా తయారు చేయాల్సిన భాధ్యతను తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేష తీసుకోవాల్సిన భాద్యత ఉన్నదన్నారు. ఉపాధ్యాయుల, ఉద్యోగుల కు రావాల్సిన బకాయిలను తీర్చాల్సిన బాధ్యతను ప్రభుత్వం గుర్తించి వాటిని దశల వారీగా చెల్లిస్తున్నదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ విద్య వ్యవస్థలో మరిన్ని మార్పులు తీసుకు వచ్చి అభివృద్ధి చేయాల్సి ఉందని అన్నారు.ప్రొఫెసర్ నాగేశ్వర్ మాట్లాడుతూ విద్య ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పధం అలవాడాలని అన్నారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీలు అలుగుబెల్లి నర్సిరెడ్డి,కోటిరెడ్డి, జె ఎన్ యు మాజీ ఎస్ ఎఫ్ ఐ ప్రెసిడెంట్ పాల్గొని జాతీయ విద్య పాలసీ 2020 పై విశ్లేషణ చేశారు. మాజీ ఎం ఎల్ ఏ జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ప్రతినిధులు, జిల్లా నుండి అధ్యక్షా ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్, ఉపాధ్యక్షులు డా. టి. శ్రీనివాస్, కోశాధికారి ఓజ్జా శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, ఆగమయ్య, ప్రసాద్, శ్రీధర్,గోపి, రాజేందర్, మహేందర్, గౌతమి, జయశ్రీ,,నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు




## ఫీజురియంబర్స్మెంట్ నిధుల సాధనకై జనవరి 8న ఛలో హైదరాబాద్

### బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్.

**జగిత్యాల అర్బన్, డిసెంబర్ 28, ప్రజాజ్యోతి:**

జగిత్యాల బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బ్రహ్మండబేరి నరేష్ ఆధ్వర్యంలో శనివారం జగిత్యాల పట్టణంలో జనవరి 8న ఇందిరా పార్క్ వద్ద జరిగే బీసీ విద్యార్థుల సమర శంఖారావం వాల్ పోస్టర్లని బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ మరియు బిసి విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గారు మాట్లాడుతూ తక్షణమే గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి సుమారుగా 4,500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల కు ఏ విధంగా అయితే స్కాలర్షిప్లు విడుదల చేస్తున్నారో బీసీ విద్యార్థులకు కూడా ర్యాంకుతో సంబంధం లేకుండా పూర్తి ఫీజులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి అని అన్నారు. బిసి విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ మాట్లాడుతూ బీసీ గురుకులకు, సంక్షేమ వసతి గృహాలలో సొంత భవనాలు నిర్మించాలి మరియు మౌలిక సదుపాయాలు కల్పించాలి, ప్రైవేటు యూనివర్సిటీలలో రిజర్వేషన్లను అమలు చేయాలి, పూలే ఓవర్సీస్ స్కాలర్షిప్ మంజూరు సంఖ్యను



పెంచాలి. హైదరాబాదులో 10 ఎకరాలలో పూలే నాలెడ్జ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి. అదేవిధంగా రాష్ట్రంలో నుండి అన్ని జిల్లాల విద్యార్థి నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విద్యార్థుల సమర శంఖారావాన్ని విజయవంతం చేయాల్సిందిగా బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో బిసి జగిత్యాల జిల్లా మహిళ అధ్యక్షురాలు గంగం జలజ, యువజన జిల్లా అధ్యక్షులు ముఖేష్ కన్నా, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ ఒంటిపులి రాము, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వరద సాయి, జిల్లా ఉపాద్యక్షులు రామగిరి రమేష్, సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి రంగు సంపత్, బిసి విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్, తిరుపతి, బిసి విద్యార్థి సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు సాయికుమార్ పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు అందజేయాలి

### అడిషనల్ కలెక్టర్ శ్రీలతకు వినతిపత్రం అందజేసిన బి ఆర్ఎస్ నాయకులు

**జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 28, ప్రజా జ్యోతి**

ప్రజాపాలనలో దరాఖాస్తు చేసుకోన్న అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని అడిషనల్ కలెక్టర్ కి బిఆర్ఎస్ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారంటీల పథకాలు అమలులో భాగంగా ప్రజాపాలన క్రింద అర్హులైన వారి నుండి దరాఖాస్తు లను స్వీకరించిన విషయం తెలిసిందే. అయితే అందులో చాలా మంది వివిధ పథకాలకు (గృహక్ష్మి, ఇంది రుణ, గృహ జ్యాతి మహాలక్ష్మి. రైతు భరోసా, యువ వికాసం మరియు చేయూత) అర్హులైన లబ్దిదారులు ప్రజాపాలన దరాఖాస్తులో మార్క చేసుకోని కావాలసిన పత్రాలను జతచేసి సంబంధిత అధికారికి అందజేయడం జరిగింది. కాని లబ్దిదారులు దరాఖాస్తులు ఆన్లైన్ చేసే ప్రక్రియలో చాలా మంది లాబ్దిదారులు వివిధ పథకాలకు అర్హులై వుండి కూడా ఆన్లైన్ లో వివరాలు నమో దు కాకపోవడం వల్ల అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలకు దూరం అవుతున్నారు. కావున



ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోని అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయగలరని అన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వివరాలు పేపర్లకే పరిమితం కాకుండా సమీక్ష చేసి అర్హులైన వారికి అన్ని పథకాలు అందజేయాలని రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్ జగిత్యాల రూరల్, అర్బన్ రాయికల్ పట్టణం రాయికల్ మండల పార్టీ అధ్యక్షులు ఆనంద్ రావు, తుమ్మ గంగాధర్, అనిల్ ,మల్లేష్ రాయకల్ మండల మహిళా అధ్యక్షురాలు స్పందన నాయకులు పడిగేలా గంగారెడ్డి, రత్నాకర్ రావు, హన్మాండ్ల మహేష్ గంగారాం, లక్మన్ రావు, హరీష్, బాలే చందు, గడ్డం గంగారెడ్డి, సంహిత్ రావు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కిసాన్ సేవ రత్న జాతీయ పురస్కారం అందుకున్న మనిషాను అభినందించిన జిల్లా పశువైద్య అధికారి మనోహర్

**జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 28 ,ప్రజాజ్యోతి:**



జగిత్యాల జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఇటీవల కిసాన్ సేవా రత్న జాతీయ పురస్కారం అందుకున్న మెట్టుపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ మనీషా పటేల్ ని జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్ ,అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి.నరేష్, జిల్లాలో పని చేస్తున్న వెటర్నరీ డాక్టర్ లు సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనీషా మాట్లాడుతూ ఎల్లవేళలా సహకారం అందిస్తూ నాకు ప్రోత్సాహం అందించిన జిల్లా అధికారులకు, నా తోటి అధికార్లకు మరియు సిబ్బందికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## శాంతి భద్రతల విషయం లో కఠినంగా వ్యవహరించాలి

**నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పటిష్ట పోలీస్ బందోబస్త్, పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలి.**

**శాంతి భద్రతల పరిరక్షణ లో నిరంతరం కృషి చేసిన అధికారులు ,సిబ్బందికి అభినందనలు**

**జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్**



**జగిత్యాల క్రైం డిసెంబర్ 28 ప్రజా జ్యోతి:**

శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో అన్ని పోలీస్ స్టేషన్లు పనితీరుపై, నమోదైన కేసుల పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ ఎస్పి పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్ కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితి గతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదలైన అంశాలపై పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సందర్భంగ ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ.... గడిచిన 12 నెలల్లో పోలీస్ స్టేషన్ల యొక్క పనితీరును, కేసుల చెదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ రానున్న సంవత్సరంలో మరింత దృఢ నిశ్చయతో పని చేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. డిఎస్పి లు, సి. ఐ లు తమ పరిధిలో ఉండే పోలీస్ స్టేషన్ లలో నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్.ఐలకు కేసుల దర్యాప్తు కు సంభందించి సూచనలు ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా కృషి చేసి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో పటిష్ట బందోబస్త్, పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా చూడాలని సూచించారు.

**శాంతి భద్రతల పరిరక్షణ నిరంతరం కృషి చేసిన అధికారులు మరియు సిబ్బందికి అభినందనలు**

సమర్థవంతంగా విధులు నిర్వహించి జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేసిన జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బందికి కృషి అభినందనీయమని ఇదే స్పూర్తితో రానున్న సంవత్సరంలో కూడా మరింత రెట్టింపు ఉత్సాహంతో విధులు నిర్వహిస్తూ శాంతిభద్రతల పరిరక్షణ నేర నివారణ నేర చేదినే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగ 2024 సంవత్సరం లో విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, శాంతి భద్రతల పరిరక్షణ విషయం లో మరియు జిల్లాలో జరిగిన కొన్ని సంఘటనలో త్వరితగతిన కేసులను ఛేదించి నిందితులను అరెస్ట్ చేసినందుకు గా ను అధికారులకు , సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు ,డిఎస్పి లు రవీంద్ర కుమార్, రాములు , రంగా రెడ్డి , డి సి ఆర్ బి , ఎస్ బి ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, మరియు సి.ఐ లు వేణుగోపాల్, రామ్ నరసింహారెడ్డి, రవి, సురేష్ ,నిరంజన్ రెడ్డి, అర్ ఐ కిరణ్ కుమార్ మరియు ఎస్.ఐ లు, డి సి ఆర్ బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

